**రిపోర్టర్లు కావలెను**

జనం కోసం నిరంతరం అక్షర సమరం చేసేందుకు దూసుకు వస్తున్న 'జర్నలిస్ట్ ఫైల్' దినపత్రికకు ఏపీలో జిల్లా ప్రతినిధులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను. తెలుగులో స్పష్టంగా మాట్లాడటం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. కొత్త వారికి అవకాశం ఉంటుంది.

సంప్రదించాల్సిన సెల్ నెం : 9502535152, 7416812467



శుక్రవారం 28.06.2024

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 సంచిక -144 www.journalistfile.com పేజీలు 4 వెల : రూ.5.00


## జూలై 1న ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ



- పెంచిన ఫించన్ల మేరకు రూ.4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారుల ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉ.6 నుండి ఫించన్లు పూర్తి అయ్యే వరకూ పంపిణీ చేయాలి
- ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు కేటాయింపు, అవసరం మేరకు ఇతర శాఖల ఉద్యోగులకు పురమాయింపు
- 29 వ తేదీ శనివారం నాడే బ్యాంకుల నుండి నగదును డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధం కావాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమల్లో బాగంగా నూతన ప్రభుత్వం పెంచి సామాజిక భద్రతా ఫించన్లను జూలై 1 న ఫించనుదారుల ఇంటి వద్దే పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నున్న 65,18,496 మంది ఫించనుదారులు అందరికీ పెంచిన ఫించన్లను ఒక్క రోజులోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఫించన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటవ కేటగిరీలోని వృద్ధులు, వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ. 3 వేల నుండి రూ. 4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1వ తేదీన రూ. 4 వేలతో పాటు ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు సంబందించి పెరిగి ఫించను సొమ్ము నెలకు రూ. 1,000/- ల చొప్పు మూడు మాసాల ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ. 7,000/-లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ. 3 వేల నుండి రూ. 6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 5 వేల నుండి రూ. 15 వేలకు మరియు నాల్గో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ. 5 వేల నుండి 10 వేలకు ఫించను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ చేయాలని సూచించారు. మిగిలిన ఐదో కేటగిరీలోని వారికి గతంలో వలే ఎటు వంటి మార్పు లేకుండా యాధావిధిగా ఫించను సొమ్మును పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పెంచిన ఫించన్ల మేరకు జూలై 1 తేదీన రూ. 4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారుల ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో రూ. 4,369.82 కోట్లను 64.75 లక్షల ఫించనుదార్ల ఇళ్ల వద్ద, మిగిలిన సొమ్ము రూ. 30.05 కోట్లను రాష్ట్రానికి బయట ఉండే 0.43 లక్షల ఫించను దారులు, బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు డిబిటి పద్ధతో పంపిణీ

2 లో

## రామోజీరావు స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం



### ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సమాజానికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు సంస్మరణ సభకు పలువురు పాత్రికేయ, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. విజయవాడ శివారు కానూరులోని అనుమోలు గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రామోజీరావు కుటుంబ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు హాజరై పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "రామోజీరావు వ్యక్తి కాదు. ఓ వ్యవస్థ. ఏ పనిచేసినా.. ఎప్పుడూ ప్రజాహితం కోరుకునేవారు. నీతి, నిజాయితీకి ప్రతిరూపం రామోజీరావు. మారుమూల గ్రామంలో పుట్టి పట్టుదలతో అత్యున్నత స్థాయికి ఎదిగారు. ఎంచుకున్న ప్రతి రంగంలో నెంబర్వన్ ఎదిగారు. 1974 ఆగస్టు 10న 'ఈనాడు' పత్రిక విశాఖలో ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా 'ఈనాడు' అనునిత్యం ప్రజా చైతన్యం కోసం పనిచేస్తోంది. రామోజీరావు పత్రికారంగంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడారు. జిల్లా ఎడిషన్లు తెచ్చి క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు ప్రస్తావించారు. ఎంతో మంది నటులు, కళాకారులు, జర్నలిస్టులకు జీవితం ఇచ్చారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి.

కొవిడ్ సమయంలో కూడా ప్రజలకు అండగా ఉన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తిగా ప్రజలు గుర్తుంచుకుంటారు. చాలా మంది పదవులు ఉంటేనే సేవ చేస్తారు. కానీ, ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన పరిపాలన, సేవలు అందించవచ్చని నిరూపించిన వ్యక్తి రామోజీరావు. 1982లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు 9 నెలల్లో అధికారంలోకి వచ్చారంటే అందులో రామోజీరావు పాత్ర కీలకం. ఎన్నికష్టాలు వచ్చినా భయపడలేదు. ధైర్యంగా ఎదుర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీరావు పాత్ర ఎంతో ఉంది" అని గుర్తు చేశారు. సంస్మరణ సభకు వచ్చిన అందరికీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

**రామోజీరావు ... ప్రజా సంక్షేమం కోణంలోనే ఎప్పుడూ మాట్లాడేవారు : డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్**

ప్రజా సమస్యల పరిష్కారానికి రామోజీరావు రాజీలేని పోరాటం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. " 2008లో మొదటి సారి రామోజీరావును కలిశా. ఆయన మాట్లాడే విధానం నన్ను చాలా ఆకర్షించింది. ప్రజా సంక్షేమం కోణంలోనే ఎప్పుడూ మాట్లాడేవారు. రామోజీరావు మాటల్లో జర్నలిజం విలువలే నాకు కనిపించాయి. పత్రికా స్వేచ్ఛ ఎంత అవసరమో ఆయన వివరించారు. ప్రభుత్వంలో ఏం జరిగినా ప్రజలకు తెలియాలని అనేవారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సమస్యల గురించే పత్రికలో రాసేవారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కృషి చేయాలనేవారు. ఎన్ని కష్టాలు వచ్చినా జర్నలిజం విలువలు వదల్లేదు. అమరావతిలో రామోజీరావు విగ్రహం ఏర్పాటు చేయాలి" అని పవన్ కల్యాణ్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్మరణ సభకు పలువురు పాత్రికేయ, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. రామోజీరావు కుటుంబ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు హాజరై పుష్పాంజలి ఘటించారు.

## చీఫ్ సెక్రటరీ నీరభ్ కుమార్ సర్వీస్ పొడిగింపు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ ప్రభుత్వప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. నీరభ్ పదవీకాలం జూన్ 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయన సర్వీసును మరో 6 నెలల పాటు పొడిగించాలని సీఎం చంద్రబాబు కేంద్రప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో నీరభ్ సర్వీసును జులై 1 నుంచి డిసెంబర్ 31 వరకు పొడిగిస్తూ కేంద్రం డీఓపీటీ ఉత్వర్వులు జారీ చేసింది.


రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనలో ఎన్ ఆర్ ఐలు భాగస్వాములు కావాలి 4 లో


## 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రకటన

**ఢిల్లీ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** 70 ఏళ్లు పైబడిన పౌరులందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద ఉచిత చికిత్స అందించబడుతుందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ప్రకటించారు. ఉభయ సభలనుద్దేశించి నేడు ఆమె ప్రసంగిస్తూ దేశంలో 25,000 జన్ ఔషధి కేంద్రాల ప్రారంభోత్సవం శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద 55 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయని ముర్ము అన్నారు. ఇక నుండి 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరూ కూడా ఆయుష్మాన్ భారత్ యోజన కింద ఉచిత చికిత్స యొక్క ప్రయోజనం పొందనున్నారని రాష్ట్రపతి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద పబ్లిక్‌గా ఫండెడ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అని పేర్కొన్నారు. ద్వితీయ మరియు తృతీయ ఆరోగ్య సంరక్షణ సేవల కోసం ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ?5 లక్షల ఆరోగ్య రక్షణను అందించనుంది.

## కేంద్రం నుంచి ఎపికి సీనియర్ ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డా



- ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించనున్నట్లు సమాచారం

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ): ఏపీ సర్వీస్‌లోకి సీనియర్ ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డా రాబోతున్నారు. ప్రస్తుతం ఆయన సీఆర్పీఎఫ్ ఐజీగా ఉన్నారు. 1998 ఏపీ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారాయన. ఐపీఎస్ లడ్డాను రాష్ట్ర సర్వీస్‌లోకి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండురోజుల కిందట కేంద్రానికి లేఖ రాశారు. వెంటనే ఆయనను ఏపీ సర్వీసులకు పంపుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డాను ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నియమిస్తారనే ప్రచారం జోరుగా

2 లో


పుంగనూరులో వైసీపీకి జలక్..

17మంది వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక

వివరాలు 2 లో


## తాగునీటి సౌకర్యం లేని గ్రామాలపై దృష్టిపెట్టండి

### డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ప్రధానంగా నేటికీ తాగునీటి సౌకర్యం లేని గ్రామాలపై దృష్టి పెట్టాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఆయన విజయవాడలోని క్యాంపు ఆఫీస్లో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమావేశం అయ్యారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా చేసేస సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో డైయేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న తరుణంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదేవిధంగా జల్ జీవన్ మిషన్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలు ఇవ్వాలని పవన్ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్లో భాగంగా మంజూరైన నిధులను పూర్తి స్థాయిలో వాడలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

## మహిళలపై నేరాలను అరికడతాం

- హెూం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మహిళలపై నేరాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎపి డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో ఆమె పేషీలో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందులో గత ఐదేళ్ళు పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యం చేయబడిందని అన్నారు., పోలీస్ డిపార్టుమెంటుకు ఏం కావాలని అనే అంశాలు పట్టించుకోలేదని., పోలీసు అకాడమీ, గ్రేహౌండ్ అకాడమీ లేదంటూ గుర్తు చేశారు..

ఇక ఇప్పటికీ విశాఖలో ఆరిలోవ పోలీసు స్టేషన్ రేకుల షెడ్డులో, చెట్ల కింద ఉందని ఆమె పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో ఇప్పుడు పోలీసు రిక్రూట్మెంట్ చాలా అవసరం ఉందని అంటూ . వ్రాత పరీక్షతో మహిళా సంరక్షణ కార్యదర్శులు అంటూ పోలీసులను చేసేసారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. పోలీసులు అంటే ప్రత్యేక రిక్రూట్మెంట్ విధానం ఉందని అనిత చెప్పారు.

సీఐడీ నిన్నటి వరకూ ఎలా పని చేసిందో అందరికీ తెలుసునని., పీపుల్ పార్టనర్ షిప్ తో పోలీసు డిపార్టెంట్ లో మార్పులు తెచ్చే దిశగా చర్చించాం అని చెప్పారు. పోలీసు అంటే ఎవరూ భయపడకూడదని,.. ఏ కష్టమైనా చెప్పుకోవచ్చనే ధీమా రావాలని అన్నారు పోలీసులకు, పబ్లిక్ కి మధ్యలో సరైన సంబంధాలు ఉండాలని చెప్పారు.. 16 నుండి 21 సంవత్సరాల వయసు మధ్య మహిళలు మిస్సింగ్ లో అవుతున్నారని, దీనిపై దృష్టిపెట్టాల్సి ఉందని హెూం మంత్రి పోలీస్ అధికారులకు సూచించారు.. ఈ విషయంపై కేంద్ర హెూంమంత్రి తో కూడా చర్చిస్తామని ఆవిడా పేర్కొన్నారు. అక్రమ కేసుల విషయంలో కూడా కమిటీ వేసి పూర్తి విచారణ చేసే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ లో ప్రక్షాళన మొదలైందన్నారు. దిశ పోలీసు స్టేషన్లు కూడా పేరు మార్చి ఎలా చేయాలన్నది ఆలోచిస్తున్నామన్నారు. .

మహిళా రక్షణ, గంజా విషయంలో ఒక టోల్ ఫ్రీ నంబరు ఇస్తామన్నారు. . రెడ్ బుక్ కక్ష సాధింపు చర్య కాదని తేల్చి చెప్పారు.. పోలీసులకు రాజకీయాలకు దూరంగా ఉంటూ . మీ డ్యూటీ చేయంలంటూ హితబోద చెప్పారు.

# అక్రమాలు, దండాల్లో వైసీపీ నెంబర్ వన్

● ఎమ్మెల్యే పూసపాటి అదితి



**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ):** అక్రమ కట్టడాలే వైసీపీ అక్రమాలకు నిదర్శనమని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. గురువారం నాడు స్థానిక దాసన్నపేట రింగ్ రోడ్ ఆనుకొని ఉన్న వైసీపీ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , జనసేన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కట్టడాలు చేసి పార్టీ ఆఫీసులు కట్టడం జరుగుతుందన్నారు అదేవిధంగా విజయనగరంలో కట్టిన పార్టీ కార్యాలయం కూడా అక్రమమే అని అన్నారు 100 శంకుస్థాపనలు 200 శంకుస్థాపనలు అని చెప్పుకు తిరగడమే తప్ప వాస్తవంలో చేసింది ఏమీ లేదన్నారు ప్రతి చిన్న దానికి ఒక బల్బు వేసిన కొబ్బరికాయలు కొట్టి హంగామా చేసే నాయకులు పార్టీ కార్యాలయం విషయంలో ఎంత సీక్రెట్ మెయింటెనెన్స్ చేయవలసిన అవసరమేమని మండిపడ్డారు వైసీపీ ఈ తీరు నచ్చకనే ప్రజలు అందరూ తిరుగుబాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వైసిపి పార్టీపై తిరుగుబాటు చేసి ఓటు రూపంలో కూటమికి తిరిగి లేని విజయాన్ని అందించారని అన్నారు ల్యాండ్ దందాలు ఇతర అక్రమంలో వైసిపి వాళ్ళే నెంబర్ వన్ అన్నారు ప్రజలే ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వం కావాలని కోటమికి విజయం కట్టబెట్టారన్నారు జిల్లాలో రెవెన్యూ ఎడ్యుకేషన్ వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. ఇక్కడ రెవెన్యూ వ్యవస్థ స్వామి ఇల్లు ఒకటే అన్నారు. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తెలుగు యువత అధ్యక్షులు గంటా రవి ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా అడిగిన ఒక్కదానికి సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు ఈ వైసీపీ పార్టీ అన్ని విధాలుగా కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు అన్ని విధాలుగా ఒక క్లారిటీతో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్నామన్నారు ఇది అక్రమ కట్టడమే అని మున్సిపాలిటీ వారు నోటీసు అంటించిన మరుక్షణమే వైసిపి నాయకులు చించి పారేయడం వారికే చెలుతుందన్నారు.

ఇదంతా క్షుణ్ణంగా పరిశీలించి అధిష్టానానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు భవిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ అక్రమ కట్టడమే అన్నారు గతంలో ఎమ్మార్వో వారికి మున్సిపాలిటీ వారికి కంప్లైంట్ ఇచ్చిన చర్యలు తీసుకోలేదని అన్నారు కూటమి నాయకత్వంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపీ రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు కార్యదర్శి గంటా పోలినాయుడు, రాష్ట్ర బీసీ నాయకులు వేచలపు శ్రీనివాసరావు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, అవనాపు విజయ్, పిల్లా విజయ్ కుమార్, గాడ్ అప్పారావు, పాశి అప్పలనాయుడు, కండువా ప్రకాష్ కండువా ప్రకాష్, జనసేన నాయకులు శాంతి, రౌతు సతీష్ , ఉమ్మడి పార్టీల నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 1 న ఇంటి వద్దే ఫించన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఆదేశించారు. ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేయాల్సిన ఫించను సొమ్మును 29 వ తేదీ శనివారం నాడే సంబందిత బ్యాంకు బ్రాంచ్ ల నుండి డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జూలై 1 న ఉదయం 6.00 గంటల నుండి ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు.

ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం కల్లా పూర్తి చేయాలన్నారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఆధార్ బయోమెట్రిక్, ఫేషియల్, ఐరిష్, ఆర్బిఐఎస్ అథంటికేషన్ ఆధారంగానే ఫించను సొమ్మును పంపిణీ చేయాలని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ సర్టిఫికేట్ ను కూడా జారీ చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణిలో ప్రభుత్వానికి ఎటు వంటి మాట రాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర గృహ నిర్మాణ, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శులు సౌరబ్ గౌర్, సత్యనారాయణ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## పుంగనూరులో వైసీపీకి జలక్..

● 17మంది వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక



**పుంగనూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** పుంగనూరు వైఎస్ఆర్సీపీ పార్టీకి కౌన్సిలర్లు భారీగా షాకిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషతో సహా సుమారు 17మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని కలిసి టీడీపీ పార్టీలో చేరారు.

పుంగనూరు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు అనూహ్యంగా మారడంపై ఇంకా సర్పంచులు, ఎంపీటీసీలు మిగిలిన కౌన్సిలర్లు సైతం పార్టీలో చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## కేంద్రం నుంచి ఏపికి సీనియర్ ఐపీఎస్ మహేష్ చంద్ర లడ్డా


(మొదటి పేజీ తరువాయి)

సాగుతోంది. నిజాయితీ గల అధికారిగా లడ్డాకు మంచి పేరు ఉంది. లా అండ్ ఆర్డర్‌లో ఆయన కాంప్రమైజ్ కారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు అనే పేరు కూడా ఆయన సొంతం. లడ్డా సేవలు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

2019లో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడి కత్తి ఘటన జరిగింది. ఆ సమయంలో విశాఖ సిటీ పోలీసు కమిషనర్‌గా ఉన్నారు. ఆ తర్వాత విశాఖ నుంచి నేరుగా సెంట్రల్ సర్వీసులకు వెళ్లారు. ఇప్పుడు ఆయనను కేంద్రం నుంచి ఏపీకి తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. రాజస్థాన్‌కు చెందిన మహేష్‌చంద్ర లడ్డా ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఆ తర్వాత 1998 ఏపీ బ్యాచ్‌కు చెందిన ఆయన, విశాఖలో ఏఎస్పీగా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత ప్రకాశం, గుంటూరు, నిజామాబాద్ జిల్లాలకు ఎస్పీగా పని చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మహేష్‌చంద్ర లడ్డాపై నక్సల్స్ దాడి జరిగింది. ఆ ఘటనలో తృటిలో తప్పించుకున్నారు.

గుంటూరు ఎస్పీగా ఉన్న సమయంలో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపడమేకాదు, క్లబ్‌లపై దాడులు చేశారు. ఆ తర్వాత విజయవాడ డిప్యూటీ కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆయనను ఏరి కోరి తీసుకొస్తున్నారు. ఆయనకు కీలక పదవి అప్పగించే అవకాశమున్నట్లు సమాచారం.

## దురుద్దేశంతోనే పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టారు: మాజీ మంత్రి అంబటి ఫైర్



**పొలిటికల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్ ):** రాజకీయ దురుద్దేశంతోనే మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై అక్రమ కేసులు పెట్టారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై టీడీపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. అదేవిధంగా కక్షపూరితంగానే ఆయనను జైలులో పెట్టించారని ఆరోపించారు. తీరా అరెస్ట్ చేసే సమయంలో కూడా ఆయనపై దాడి చేసేందుకు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ప్రయత్నించారని ఫైర్ అయ్యారు. గతంలో బాబు తెచ్చిన జీవో ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. కానీ, అధికారులు అత్యుత్సాహంతో నిర్మాణంలో ఉన్న భవనాలను అక్రమంగా కూల్చి వేయడం సమంజసం కాదన్నారు. టీడీపీ కుట్రలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అంబటి ధ్వజమెత్తారు.

## వైసీపీ కార్యాలయాల కూల్చివేత చర్యలపై ఏపీ హైకోర్టులో

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ): రాష్ట్రంలో వైసీపీ కార్యాలయాలను కూల్చివేయబోతున్నారంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ నేతలు బుధవారం దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ ముగిసింది. అయితే తీర్పును హైకోర్ట్ రిజర్వ్ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వంకు యథాస్థితి కొనసాగేలా స్టేటస్ కో ఆదేశాలు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది.


కాగా వైసీపీ కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైందంటూ ఆ పార్టీ బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. తాను ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తర్వాత కోర్టుకు సమాచారం ఇస్తానంటూ ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది కోర్టుకు బుధవారం తెలిపారు. దీంతో కేసు విచారణను గురువారం వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపిన విషయం తెలిసిందే.

## హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

● విశాఖ అగనంపూడిలో టోల్ గేట్ ఎత్తేసిన కూటమి ప్రభుత్వం

● విశాఖ వాసులకు తప్పిన వందల కోట్ల భారం





**విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఇంతకాలం అక్రమంగా కొనసాగిస్తూ విశాఖవాసులపై వందల కోట్ల భారం వేసిన విశాఖ నగర శివారులోని అగనంపూడి టోల్ గేట్ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ జోక్యంతో తొలగిపోయింది. అనకాపల్లి- అనందపురం మధ్య విశాఖ నగరంలో నుంచి వెళ్లే ఈ రహదారికి ప్రత్యామ్నాయంగా పెందుర్తి మీదుగా మరో రహదారిని నిర్మించి అక్కడ రెండు టోల్ కలెక్షన్ పాయింట్ లు ఏర్పాటుచేసిన తరువాత కూడా వైసీపీ నేతల కుమ్మక్కుతో ఈ టోల్ గేట్ నడిచింది. 2014-19 మధ్య పల్లా శ్రీనివాస్ శాసనసభ్యుడిగా ఉండగా కేసు వేయించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ టోల్ గేట్ ను తొలగింపజేశారు. అయితే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో కొందరు ప్రజా ప్రతినిధులు టోల్ మాఫియాతో కుమ్మక్కై నెల వారీ మామూళ్లు అందుకోని మరో కోర్టు ఆర్డర్ ఆధారంగా తిరిగి తెరిపించారు. వైసీపీ అధికారంలో ఉన్నంతకాలం ఆ కేసు జోలికి పోకుండా, అక్రమ టోల్ గేట్ విషయం ఎక్కడా మాట్లాడకుండా వాటాలు తీసుకొని తమ దోపిడీని కొనసాగించారు.

ఈ టోల్ గేట్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందంటూ ఆ మధ్య కాలంలో పల్లా శ్రీనివాస్ ఉద్యమం చేశారు. జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ దోపిడీ తీరును వివరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేశారు. బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించి కేంద్ర రహదారి విభాగం ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వీటన్నింటినీ పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర అధికారులు ఇక్కడ ప్రభుత్వం మారడం రెండు రోజుల క్రితం తెలుగుదేశం నేతలు టోల్ గేట్ వద్ద ఆందోళనకు దిగి వాహనాలను టోల్ లేకుండా పంపించేయడంతో ఒత్తిడి పెరిగింది. తాను గెలిస్తే టోల్ గేట్ తొలగిపోతుందని హామీ ఇచ్చిన పల్లా శ్రీనివాస్ సంబంధిత ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో మాట్లాడడంతో గురువారం ఉదయం టోల్ గేట్ ను పూర్తిగా తొలగించారు. టోల్ బూత్ లు కూడా తొలగించడంతో వాహనాలు స్వేచ్ఛగా వెళ్లిపోతున్నాయి.

## ట్రిపుల్ ఐటీలకు 53,863 దరఖాస్తులు



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో అడ్మిషన్లకుగాను ఈనెల 25తో దరఖాస్తు స్వీకరణకు గడువు ముగిసింది. నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో 2024-25 అడ్మిషన్లకు సంబంధించి మొత్తం 53,863 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య ఎస్ఎస్ఎస్వీ గోపాలరాజు బుధవారం తెలిపారు.

నాలుగు ట్రిపుల్ ఐటీల్లో కలిపి 4 వేల సీట్లతో పాటు ఈడబ్ల్యూఎస్ కింద మరో 400 సీట్లు కలిపి మొత్తం 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి రిజర్వేషన్ను అనుసరించి ట్రిపుల్ ఐటీల సీట్లను భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ పాఠశాల నుంచి 34,154 మంది, ప్రైవేటు పాఠశాలల నుంచి 19,671 మంది ఉన్నారు. అలాగే బాలురు 23,006 మంది, బాలికలు 30,857 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో స్పెషల్ కేటగిరిలైన క్యాప్ నుంచి 3,495 మంది, ఎన్సీసీ నుంచి 2,129 మంది, దివ్యాంగులు 381 మంది, క్రీడా కోటాలో 1,389 మంది, స్కౌట్స్ అండ్ గైడ్ నుంచి 327 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 28,573 మంది, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో 21,559 మంది, తెలంగాణ నుంచి 3,693 మంది, రెండు తెలుగు రాష్ట్రాలను మినహాయించి ఇతర రాష్ట్రాలకు చెందిన 38 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

**1 నుంచి ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన**

దరఖాస్తు చేసుకున్న ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ను జూలై 1 నుంచి నిర్వహించనున్నారు.

సైనికోద్యోగుల పిల్లలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జూలై 1 నుంచి 3వ తేదీ వంకు, క్రీడా కోటా జూలై 3 నుంచి 6 వరకు, దివ్యాంగుల కోటా జూలై 3న, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటా జూలై 2, 3 తేదీల్లో, ఎన్సీసీ కోటా జూలై 3 నుంచి 5 వరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నట్లు ట్రిపుల్ఐటీ అధికార వర్గాలు తెలిపాయి.

## రైతులకు అందని పెట్టుబడి సాయం..
# ప్రభుత్వంపై మాజీ మంత్రి అప్పలరాజు ఫైర్



**శ్రీకాకుళం ( జర్నలిస్ట్ ఫైల్ ):** వారాలు గడుస్తున్నా రైతులకి పెట్టుబడి సాయం అందలేదని సీదిరి మాజీ మంత్రి అప్పలరాజు అన్నారు. మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీలో ప్రభుత్వం వివక్ష కనిపిస్తోందని మండిపడ్డారు. ఆర్బీకేల వద్ద కందువాలపై పెట్టే శ్రద్ధ.. అన్నదాతలని ఆదుకోవడంపై పెట్టాలని సూచించారు. టీడీపీకి ఓటు వేసిన వాళ్లకే విత్తనాలు ఇస్తారా? అని, వేరే పార్టీకి ఓటు వేసిన వారికి విత్తనాలు ఇవ్వరా అని మాజీ మంత్రి అప్పలరాజు ప్రశ్నించారు. '

'ప్రజలు చాలా ఆశలు, అంచనాలతో కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. అత్యధిక మెజార్టీలు, సీట్లు ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం పని చేస్తుందా లేదా అనేది మేం ప్రశ్నించడం లేదు. కానీ ఆ వైపుగా ప్రభుత్వం ఆలోచన చేయలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ పనులు చేస్తున్నారు. మా ప్రభుత్వ హయాంలో రైతు భరోసా అందజేశాం. గత ఐదేళ్లలో ఎలాంటి అలస్యం లేకుండా నేరుగా రైతులకు పెట్టుబడి సాయం పంపిణీ చేశాం. 53.5 లక్షల రైతులకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాం. ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తామని చంద్రబాబు చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం త్వరగా అందించే ఆలోచన చేయాలి. సీఎం చంద్రబాబుతో జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడాలి. రైతు పెట్టుబడి పలానా తేదీని ఇస్తామని ప్రకటించాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారా మే నెలలోనే విత్తనాలు పంపిణీ చేశాం. రెండు వారాలుగా కూటమి నాయకులు రైతు కేంద్రాల వద్ద బీభత్సం సృష్టించారు. అదే రైతు భరోసా కేంద్రాల వద్ద విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. రైతు సంక్షేమం కోసం బ్రహ్మాండమైన ఇంధనం రైతు భరోసా కేంద్రం. " అని అప్పలరాజు ఎద్దేవా చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పై బీజేపీ ఎంపీల డ్రామాలు : కేఏ పాల్



**విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఈ ఎన్నికలు ఈవీఎంల మాయ అన్నారు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్. ఢిల్లీలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో నిన్న బీజేపీ ఎంపీలు ఆడిన డ్రామాలు చాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి అంటూ కేంద్ర ఉక్కు శాఖ మంత్రికి వినతి పత్రం అందజేయడం హాస్యాస్పదన్నారు. కేంద్రంలోని బీజేపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తుండగా, ఆ పార్టీ ఎంపీలు ప్రధాని బదులుగా ఉక్కు శాఖ మంత్రినీ కలవడం ఏమిటని ప్రశ్నించారు.

ప్రధాని మోదీ కోర్టు ఆదేశాలు పాటించాలి.. ప్లాంట్ అమ్మకుండా స్టేటస్ కో ఇచ్చింది అని, ఉత్తర్వులు ఇప్పుడే తనకు అందాయన్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామికి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దు అంటూ, రాజమండ్రీ ఎం.పీ. పురంధేశ్వరి, సుజనా చౌదరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ వినతి పత్రం ఇవ్వడం డ్రామా యాక్టర్స్ ను తలపించారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ 30 వేల మంది మహిళలు మిస్సింగ్ పై ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జగన్ మాతోనే ఉన్నాడని మోదీ స్పీకర్ ఎన్నిక కోసమే వైసీపీకి మద్దతు పలికారన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి



**శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్):** శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల దేవస్థానం ఏఈఓలు హరిదాసు స్వాగతం పలకడం జరిగింది. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా టీడీపీ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట సహాయ కార్య నిర్వహణ అధికారి లు మరియు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన ఉమ్మడి రాజధాని కాలపరిమితి.. వాటా కావాలంటున్న ఏపీ

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 10 ఏళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు హైదరాబాద్ రెండు తెలుగు రాష్ట్రాలకు రాజధానిగా ఉంది. అయితే తాజాగా దీని కాలపరిమితి ముగియడంతో.. ఏపీ ప్రభుత్వ ఆధినంలో ఉన్న భవనాలను స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది.

అయితే చట్టం ప్రకారం.. షెడ్యూల్ 9,10లో నమోదు చేయని 12 సంస్థలు, బిల్డింగ్స్‌లో ఏపీ ప్రభుత్వం వాటా కోరుతోంది. ఈ ఆస్తుల విలువ రూ.వేల కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏపీ వాటా కోరుతున్న వాటిలో కోఠిలో ఉన్న వైద్య విధాన పరిషత్, హాకా భవన్, ఫార్మసీ కౌన్సిల్, లేక్ వ్యూ గెస్ట్ హౌస్, మాసబ్ ట్యాంక్‌లోని సీఐడీ బిల్డింగ్, ఆదర్శనగర్‌లో హెరిటేజ్ బిల్డింగ్, ఖైరతాబాద్‌లోని రియల్ ఎస్టేట్ బిల్డింగ్స్, రెడ్‌హిల్స్‌లోని సెరికల్చర్, హార్టికల్చర్ భవనాలు ఉన్నాయి. వీటి నుంచి తమకు వాటా కావాలని ఏపీ సర్కార్ కోరుతోంది. మరోవైపు ఈ ఆస్తులపై ఏపీకి ఎలాంటి హక్కు లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.

## మంత్రి సుభాష్ అకస్మిక తనిఖీలు

**కోనసీమ , రామచంద్రపురం ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గంలో విస్తతంగా పర్యటిస్తూ దూకుడు పెంచారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. బ్లడ్ టెస్ట్‌లకు, ఎక్స్రే, స్కానింగ్‌లకు అన్ని పరికరాలు ఉన్నా సరే పేషెంట్లను బయటకు ఎందుకు పంపుతున్నారని మండిపడ్డారు. ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్ వీటిపై నిలదీశారు. ఆసుపత్రి ఆవరణలో గల జనరిక్ మెడికల్ షాపులో మెడిసిన్ అత్యధిక రేట్లకు అమ్ముతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓపి విభాగం, ఎక్స్రే రే గది, కంప్యూటర్ విభాగం, మందులు , ఆసుపత్రి అభివృద్ధి పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణా వార్తలు

### రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారు?



**సిద్దిపేట ( జర్నలిస్ట్ ఫైల్ ) :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి,మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతు బందు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

"నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్‌లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్‌లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్దులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు" అని హరీష్ రావు పేర్కొన్నారు.

### కేంద్ర మంత్రులను కలిసిన మాజీ ఎంపీ సోయం



**ఆదిలాబాద్ (జర్నలిస్ట్ ఫైల్):** ఇంతకాలం పార్టీ సంస్థాగత కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న బీజేపీ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు ఎట్టకేలకు పార్టీకి చేరువయ్యారు. గురువారం ఢిల్లీ వెళ్లిన సోయం బాపూరావు ముందుగా తనతో కలిసి క్రితంసారి ఎంపిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను తన నివాస గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. పార్టీ కోసం పోరాట పటిమతో పని చేయాలని తన వంతు సహకారం ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తనకు భరోసా ఇచ్చినట్టు సోయం తెలిపారు.

**కేంద్ర గిరిజన శాఖ మంత్రిని కలిసిన సోయం**

కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఊయికే దుర్గా దాస్ ను మాజీ ఎంపీ సోయం బాపురావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివాసీ ఉద్యమ నేతగా దుర్గా దాస్ తో తనకు అనుబంధం ఉందని, గతంలో ఆయనతో కలిసి పనిచేయడం జరిగిందన్నారు. ఆదివాసుల హక్కులు ప్రధాన సమస్యలను వివరించగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించేందుకు కూడా వస్తానని మంత్రి పేర్కొన్నట్టు సోయంబాపు వివరించారు.

# త్వరలో కొత్త పిసిపి అధ్యక్షుడు



**ఢిల్లీ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** కొత్త పీసీసీ చీఫ్‌ను నియమించాలని హై కమాండ్‌కు చెప్పినట్లు రేవంత్ వెల్లడించారు. మూడేళ్ల తన పదవి కాలం ముగిసిందన్నారు. సమర్థవంతమైన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నారు. అభివృద్ధి పనుల కోసం మంత్రులు కేంద్ర మంత్రులను కలుస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. ఏకకాలంలో రుణమాఫీ అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఏపీ, తెలంగాణ వివాదాల గురించి స్పందిస్తూ.. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటామన్నారు.

**జీవన్ రెడ్డి సేవలను వినియోగించుకుంటాం**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూనిన అంశంపై రేవంత్ మాట్లాడుతూ, జీవన్ రెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకుంటుందన్నారు. జీవన్‌రెడ్డి చర్యల వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని చూశారన్నారు. కాంగ్రెస్ పట్ల జీవన్ రెడ్డికి ఉన్న నిబద్ధత వారికి అ-ర్థం కాదని పరోక్షంగా బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. హైకమాండ్ హామీతో . జీవన్ రెడ్డి సలహాలు ఎప్పుడూ తీసుకుంటామన్నారు.

**సజావుగా ఎన్నికలు నిర్వహించాం..**

రాష్ట్రంలో సజావుగా ఎన్నికలు నిర్వహించామని, ఎన్నికల నిర్వహణపై కేంద్రం కూడా తమ ప్రభుత్వంపై ఎటువంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఇదే సమయంలో ఏపిలో 50మందికి పైగా అధికారులపై ఆరోపణలు రావడంతో బదిలీలు అయ్యారని గుర్తు చేవారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ ప్రత్యర్థులు ఆరోపణలు చేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో రాజకీయ ప్రేరేపిత కేసు ఒక్కటీ పెట్టలేదని సీఎం క్లారిటీ ఇచ్చారు.

**విద్యుత్ విచారణ కమిషన్ పై..**

విద్యుత్‌పై విచారణ కమిషన్‌ను తాము ప్రతిపాదించలేదన్నారు. మంత్రి వర్గంపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయొద్దన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి





**హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ):** జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి కాట బాధ్యతలు స్వీకరించారు. రోనాల్డ్‌రోస్ బల్దియా నుంచి బుధవారం రిలీవ్ అయ్యారు. రెండు వారాల క్రితం రోనాల్డ్ వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లగా ఆమ్రపాలికి పూర్తి అదనపు బాధ్యత(ఎఫ్ఏసీ)లు అప్పగించారు. ఇటీవల జరిగిన ఐఏఎస్‌ల బదిలీ ఉత్తర్వుల్లో ఆమెను ఎఫ్ఏసీ కమిషనర్‌గా కొనసాగిస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఆమ్రపాలి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై జీహెచ్ఎంసీకి వచ్చిన జోనల్ కమిషనర్లు పాటిల్ హేమంత్ కేశవ్, అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్లు ఉపేందర్‌రెడ్డి తదితరులు నూతన కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమ్రపాలి జీహెచ్ఎంసీలో అదనపు కమిషనర్‌గా గతంలో కొన్నాళ్లు పని చేశారు. సంస్థలోని పరిస్థితులపై ఆమెకు కొంత మేర అవగాహన ఉంది.

బదిలీ ఉత్తర్వులు వెలువడిన సమయంలో ఢిల్లీలో ఉన్న ఆమ్రపాలి బుధవారం నగరానికి వచ్చారు. రోనాల్డ్‌రోస్ నుంచి బాధ్యతలు స్వీకరించాక సచివాలయంలో జరిగిన సమావేశానికి వెళ్లినట్టు తెలిసింది. రోనాల్డ్ ఇంధన శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. కాగా, ఆమ్రపాలి ఇప్పటికే హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) జాయింట్ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్), మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. బల్దియాలో కొనసాగాలనుకుంటే ఆ మూడు బాధ్యతల నుంచి మినహాయింపునివ్వడం లేదా జీహెచ్ఎంసీకి రెగ్యులర్ కమిషనర్‌ను నియమిస్తే ఇప్పటికే ఉన్న పోస్టుల్లో కొనసాగాలని ఆమ్రపాలి భావిస్తున్నట్టు సమాచారం.

ఈవీడీఎం కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఈవీడీఎం) కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ బుధవారం బుద్ధభవన్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈవీడీఎంలో డైరెక్టర్ పోస్టు మాత్రమే ఉండేది. ఐపీఎస్ అధికారులు విశ్వజిత్ కంపాటి, ఎన్ ప్రకాష్‌రెడ్డిలు డైరెక్టర్లుగా కొనసాగారు. ప్రకాష్ రెడ్డి స్థానంలో రంగనాథ్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఆయన కమిషనర్‌గా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసే యోచనలో ఉందని, అందుకే కమిషనర్‌గా ఆయనను నియమించారని ఓ అధికారి తెలిపారు.

## సీతారామ పంప్‌హౌస్ ట్రయల్ రన్ సక్సెస్



**భద్రాద్రి కొత్తగూడెం ( జర్నలిస్ట్ ఫైల్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు వద్ద బుధవారం అర్ధరాత్రి సీతారామ ప్రాజెక్టు మొదటి లిఫ్ట్ ట్రయల్ రన్ ను ఇరిగేషన్ అధికారులు నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతుండటంతో ఆయన ఒక్కసారిగా పరవశించిపోయారు. ఆనందంతో భూమాతకు నమస్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్న తన కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం తన జీవిత ఆశయమని గతంలో ఎన్నోసార్లు చెప్పానని గుర్తు చేశారు. ఆగస్టు 15 కల్లా ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వడమే తన చిరకాల కోరిక అన్నారు. గోదావరి జిల్లాల మాదిరిగా ఖమ్మం జిల్లాలో సాగు ఇవ్వాలన్నది తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు భూమి ఇచ్చిన వారికి పాదాభివందనాలు తెలిపారు. ఈ వర్షాకాలంలోనే లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### భద్రాద్రి ప్రాజెక్ట్‌పై హైకోర్టులో వాడీ వేడిగా వాదనలు





**హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) : :** ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు అంశంపై దుమారం కొనసాగుతూనే ఉంది. గత ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జ్యుడీషియర్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ అంశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి సవాల్ వేశారు. ఈఆర్సీ ఇచ్చిన తీర్పు ప్రకారం ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేశామని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈఆర్సీ ఇచ్చిన తీర్పులపై జ్యుడీషియరీ కమిషన్ వేసి ఎంక్వైరీ చేయకూడదు. ఆ విషయం తెలిసి కూడా కమిషన్ వేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ నెల 15 లోపు సమాధానం ఇవ్వాలని జ్యుడీషియరి కమిషన్ నోటీసులు అందజేసింది. కేసీఆర్ నోటీసులకు రిప్లై ఇచ్చేలోపే ఈ నెల 11వ తేదీన జస్టిస్ నర్సింహరెడ్డి ప్రెస్ మీట్ పెట్టి గత ప్రభుత్వం తప్పులు చేసిందని వివరించారు. కేసీఆర్‌ను టార్గెట్ చేసినట్టు జస్టిస్ నర్సింహారెడ్డి మండిపడ్డారు. భద్రాద్రి ప్రాజెక్ట్ సబ్ క్రిటికల్ ప్రాజెక్ట్ కింద నిర్మాణం చేశామని అంటున్నారు. దేశవ్యాప్తంగా చాలా ప్రాజెక్టులు సబ్ క్రిటికల్ మోడ్‌లో నిర్మించారు. కేసీఆర్ తరపున వాదించే క్రమంలో జ్యుడీషియర్ కమిషన్ విచారిస్తే తప్పేంటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. నివేదిక వచ్చిన తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి, చర్చించొచ్చు కదా అని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. పిటిషనర్ వాదనలు విన్న తర్వాత తదుపరి విచారణను రేపటికి (శుక్రవారానికి) వాయిదా వేసింది.

### మల్కాజిగిరి ప్రాంతాన్ని రైల్వే నుంచి విముక్తి చేస్తా



హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ): నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్‌కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమాంతర బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డి, రైల్వే, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన ఆర్‌కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఫ్లైఓవర్ బ్రిడ్జి ట్రాఫిక్ అవసరాలకు సరిపోవడం లేదన్నారు. దీంతో తరచూ ప్రయాణికులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ బ్రిడ్జికి సమాంతరంగా మరో బ్రిడ్జిని నిర్మిస్తే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఉండవన్నారు.

రైల్వే, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి సమాంతర ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మొదలయ్యేలా పాటుపడాలని ఆయన కోరారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్డులోని గుంతలను పరిశీలించి తగిన మరమత్తులు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి ప్రాంతాన్ని రైల్వే నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి సుధాకర్, జీహెచ్ఎంసీ ఈఈ రాజు, డీఈ రేణుక, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజక్షన్ల పట్టివేత

**హైదరాబాద్ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** నగరంలోని బండ్లగూడలో భారీగా స్టెరాయిడ్స్ ఇంజక్షన్లను డ్రగ్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు. దేహదారుఢ్యం కోసం జిమ్ నిర్వాహకులు స్టెరాయిడ్స్ ఇంజక్షన్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు జిమ్‌లకు స్టెరాయిడ్స్ ఇంజక్షన్స్ అమ్ముతున్న సయ్యద్ ఫహద్ అనే వ్యక్తిని డ్రగ్ కంట్రోల్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. పెద్ద మొత్తంలో స్టెరాయిడ్స్ వైయల్స్‌ను స్వాధీన పరుచుకున్నారు. యువకులు కండలు పెంచేందుకు జిమ్‌లు స్టెరాయిడ్స్ ఇంజక్షన్లను సరఫరా చేస్తున్నాయి. సిక్స్ ప్యాక్ కావాలంటే స్టెరాయిడ్స్ ఇంజక్షన్ తీసుకోవాలని జిమ్ నిర్వాహకులు చెబుతున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అంతర్గత పోరు.. ఎత్తుకు పైఎత్తుల్లో సిద్దూ, డీకే



**బెంగళూరు:** రాష్ట్ర ప్రభుత్వంలో కీలక సారథుల మధ్య ఎత్తులు పైఎత్తులు సాగుతున్నాయి. ఏడాది పాలన ముగియడం, లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో మళ్లీ ముసుగు రాజకీయాలు తీవ్రమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందే మరిన్ని సామాజిక వర్గాలకు ఉపముఖ్యమంత్రి పదవులు ఇవ్వాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చినా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరికతో ఎన్నికల దాకా మౌనం పాటించారు. లోక్‌సభ ఎన్నికల తంతు ముగియగానే ఈ అంశాన్ని సీనియర్ మంత్రి సతీశ్‌జార్కిహొళి ప్రస్తావించారు. అందుకు మద్దతు ఇచ్చేలా మంత్రులు రాజణ్ణ, జమీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. లింగాయత, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలలో ఒక్కొక్కరికి డీసీఎం పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ప్రస్తుతం కేబినెట్‌లో డీకే శివకుమార్ ఒక్కరే డీసీఎంగా ఉన్నారు. ఆయన ప్రాబల్యం ప్రభుత్వంలో తగ్గాలంటే మరింతమంది డీసీఎంలను చేయాలనేది ఎత్తుగడగా ఉంది. డీసీఎం ప్రతిపాదన చేసినవారంతా సీఎం సిద్దరామయ్యకు ఆప్తులైనవారే. ఇలా సాగుతుండగానే డీకే శివకుమార్‌కు ఆ ప్తులైన మంత్రి చలువరాయస్వామి, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులు ప్రస్తుతానికి డీసీఎం పదవిలో డీకే శివకుమార్ ఉన్నారని, మరొక డీసీఎం అవసరం లేదన్నారు. మరో సీనియర్ మంత్రి ప్రియాంక ఖర్గే స్పందిస్తూ మంత్రులందరినీ డీసీఎంలు చేస్తే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఇలా సాగుతుండగానే చెన్నగిరి ఎమ్మెల్యే బసవరాజు శివగంగ కొత్త ప్రతిపాదన చేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తే సరిపోతుందన్నారు. ఈ అంశం సర్వత్రా చర్చకు దారితీసింది.


**డీకే కట్టడి కోసమేనా..?**

రాష్ట్ర ప్రభుత్వంలో ఏకైక ఉపముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న డీకే శివకుమార్ హవా అన్నింటా సాగుతోంది. అందుకు పలు కారణాలు ఉన్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగాను, బెంగళూరు నగరాభివృద్ధి, కీలకమైన జలవనరులశాఖ మంత్రిగాను వ్యవహరిస్తున్నారు. ఇలా డీకే శివకుమార్ కేబినెట్‌లో ప్రముఖుడిగా రాణిస్తున్నారు. దీనిని పలువురు సీనియర్ మంత్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. మరింతమంది డీసీఎంలను చేస్తే డీకే శివకుమార్ హవా తగ్గించవచ్చునని తరచూ ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే ఈ డిమాండ్ వచ్చింది. ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు ముందు హల్‌చల్ చేయగా తాజాగా వారం రోజులుగా హాట్ టాపిక్‌గా మారింది.

**సిద్దూకు షాక్ ఇచ్చేలా డీకే నివేదిక**

వివిధ సామాజిక వర్గాలకు డీసీఎం పదవులు కట్టబెట్టాలనే ప్రతిపాదన చేస్తూ డీకే శివకుమార్‌ను ఇబ్బంది కలిగించేలా సాగుతున్న కుట్రకు భారీగా షాక్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత కోర్టు కేసు కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బెంగళూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఓటమిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఎవరు పనిచేయలేదో సంబంధిత ఇన్‌చార్జ్‌లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాహుల్‌గాంధీ సూచనలను దృష్టిలో పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో 20 స్థానాలు విజయం సాధిస్తామనే ధీమాలో ఉన్నామని, ఎక్కడ విఫలం చెందామనే కోణంలోనే నివేదిక రూపొందించినట్టు తెలుస్తోంది. బెంగళూరుతోపాటు మైసూరు, దక్షిణకన్నడ, మండ్య, ఉత్తరకర్ణాటక ప్రాంతాల్లో ఇన్‌చార్జిలుగా వ్యవహరించినవారు సిద్దరామయ్యకు ఆప్తులు కావడంతో వీరిపై వ్యతిరేకంగా నివేదిక రూపొందించడం ద్వారా కట్టడి చేయాలని డీకే శివకుమార్ భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు మాజీ మంత్రి వినయ్‌కులకర్ణి నేతృత్వంలో 15 మంది వీరశైవలింగాయత ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్లి సీఎం ఆప్తమంత్రులు తమను నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా బైరతి సురేశ్, కేఎన్ రాజణ్ణను టార్గెట్ చేస్తూ ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. సిద్దరామయ్యను ఢిల్లీలో ఇరకాటంలో పెట్టేలా లక్ష్యంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీన్నిబట్టి సీఎం, డీసీఎం మధ్య అగాథం పెరుగుతున్నట్టు తెలుస్తోంది.

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ముగ్గురు ఉగ్రవాదులు మృతి



**శ్రీనగర్:** జమ్ముకాశ్మీర్‌లో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. దోడా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. దోడా జిల్లాలోని ఒక అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కొనిఉన్నారనే సమాచారంతో భద్రతా సిబ్బంది ఇక్కడ తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఈ ఉగ్రవాదులే ఇటీవల భారత సైన్యంపై కాల్పులు జరిపి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు ఇటీవల వరుస దాడులకు పాల్పడుతున్నారు. దీంతో దోడా, రాజౌరీ, పూంచ్ ప్రాంతాల్లో తనిఖీలు, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది.

ఈ నెల 11న భద్రతా దళాలపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు సైనికులతో పాటు ఓ పోలీసు అధికారి తీవ్ర గాయాలపాలయ్యారు. మరో ఘటనలో పోలీస్ క్యాంపుపైనా దాడులు చేశారు. మరోవైపు భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలోనూ భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో అక్కడా హైఅలర్ట్ ప్రకటించారు.

## కళ్లకురిచ్చి మద్యం కేసు.. 63కి చేరిన మృతుల సంఖ్య



**చెన్నై :** తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం తాగి మృతి చెందిన వారి సంఖ్య 63కి చేరింది. జూన్ 18న రాష్ట్రంలోని కరుణాపురం గ్రామంలో జరిగిన ఈ దుర్ఘటన తర్వాత కల్తీ మద్యం తాగి 225 మంది వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో 74 మంది చికిత్స అనంతరం డిశ్చార్జి కాగా, 63 మంది మరణించారు. ఇంకా మరో 88 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## జాతీయ వార్తలు


### నీట్ పరిక్ష వివాదం... ఎన్‌టిఎకి నోటీసులిచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** నీట్ ఫలితాల్లో విరుద్ధమైన మార్కులు ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ)కి సుప్రీంకోర్టు గురువారం నోటీసులిచ్చింది. ఈ నోటీసులపై తదుపరి విచారణ చేపట్టనున్న జులై 8లోగా ఎన్‌టిఎ స్పందించాలని ఆదేశించింది. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లెర్నింగ్ యాప్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది.

మే 5న నిర్వహించిన నీట్ పరీక్షల సమగ్రతపై ఈ పిటిషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జూన్ 4న వెల్లడించిన ఫలితాలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులు అభ్యర్థుల ర్యాంకులు, పరీక్షల స్వచ్ఛతపై తీవ్ర ప్రభావితం చూపాయని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రిగ్గింగ్, పేపర్ లీక్‌లపై సిబిఐ కూడా విచారణ చేపడుతోంది.

### ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సమావేశాలు నాలుగోరోజు కొనసాగుతున్నాయి. ఉభయ సభలనుద్దేశించి గురువారం రాష్ట్రపతి ప్రసంగించారు. అమృతకాలం మొదట్లో 18వ లోక్‌సభ కొలువుతీరిందని అన్నారు. తమ ప్రభుత్వం పదేళ్లుగా దేశాభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. కొత్తగా ఎన్నికై వచ్చిన ఎంపిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సారి ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవి. ఈ ఎన్నికల గురించి ప్రపంచమంతా చర్చించుకుంటోంది. జమ్ముకాశ్మీర్‌లో ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటేశారు. దేశంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

దేశంలో సంస్కరణలు మరింత వేగం పుంజుకుంటాయి. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోంది. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు పంటసాయం అందిస్తున్నాం. ఐటి నుండి టూరిజం వరకు అన్ని రంగాల్లో భారత్ దూసుకుపోతుంది. వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచవృద్ధిలో భారత్ 15 శాతం భాగస్వామ్యమవుతోందని అన్నారు. పదేళ్లలో 3 లక్షల 80 వేల కి.మీ పైగా జాతీయ రహదారులను నిర్మించామని అన్నారు.

# ఆళ్లగడ్డలో 170 మంది పోలీసులతో భారీ బందోబస్తు



**ఆళ్ల గడ్డ ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆళ్లగడ్డ పట్టణంలో గత రెండు రోజుల క్రితం హత్యకు గురైన అట్లశ్రీదేవి (55) అంత్యక్రియలు ఇవాళ జరుగుతున్న దృష్ట్యా 170 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు టౌన్ సిఐ రమేష్ బాబు తెలిపారు.

జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు సిఐలు, 9మంది ఎస్సైలు 170 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కాపాడండి - ఆప్టా

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రాథమిక పాఠశాల ల యందు విద్యార్థుల సంఖ్య సంవత్సరం నకు సంవత్సరమునకు గత ఐదు సంవత్సరాలుగా తగ్గుతూ వస్తోంది. దానికి ముఖ్య కారణం లు రెండు ఉన్నాయి అన్నారు.

ప్రభుత్వం 117 ఉత్తర్వులు ద్వారా 3,4 మరియు 5తరగతులు విలీనం చేయటం ద్వారా ప్రాథమిక పాఠశాల లు 1మరియు 2తరగతుల మాత్రమే వున్నాయి. అది కూడా ఒకరు లేక ఇద్దరూ టీచర్ల తో మాత్రమే. ఈ విధంగా వున్నప్పుడు తల్లి తండ్రులు సాధారణంగా ఒకటి నుండి ఐదు తరగతులు వున్న ప్రైవేట్ పాఠశాల వెట్కపు చూస్తున్నారు.

దానికి తోడు ప్రవేటు పాఠశాల వారు ధమాకా ఆఫర్ ఇస్తున్నారు. అమ్మ ఒడి డబ్బులు వచ్చినప్పుడు ఫీ కట్టండి. ఇప్పుడు పుస్తకాలు మరియు మెటీరియల్ డబ్బులు మాత్రమే కట్టండి. ఈ విధంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో గణనీయంగా నమోదు తగ్గిపోతుంది. కాబట్టి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ ఉత్తర్వు లు 117 ను రద్దు చేసి వెంటనే 3,4 మరియు 5 తరగతులను మరల ప్రాథమిక పాఠశాలలోకి తరలించాలి అని కోరారు.

జీవో 117లో మూడు కిలో మీటర్ల లోపల అని వున్నది. గత ప్రభుత్వ హయాంలో ఒక కిలో మీటరు దూరంలో వున్న పాఠశాల లను విలీనం జరపగా వచ్చిన వ్యతిరేకత చూసి మూడు కిలో మీటర్ల దూరం పోలేదు.

తల్లికి వందనం పథకం ను ప్రభుత్వ పాఠశాలలో చదివే వారికీ మాత్రమే అమలు పరచాలి. నెల వారి ప్రైవేట్ పాఠశాల ఫీజులు కట్టడానికి సిద్ధపడి ప్రైవేట్ పాఠశాలలో చేర్పించిన వారికి ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వడం అనేది ఓట్ల రాజకీయం మాత్రమే, అది కూడా పని చేయలేదు అనే విషయం గత ఎన్నికల ఫలితాలు తెలిపాయి.

తల్లికి వందనం అది కూడా ఒకసారి ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నెలవారీ విద్యార్థుల హాజరు ఆధారంగా వారి ఖాతా లకు జమ అయ్యే విధానం లో అమలు చేయాలని తద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లను నమోదు పెరుగుతుంది. ప్రాథమిక విద్య అభివృద్ధి జరుగుతుందని ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) అధ్యక్షుడు గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు లేఖ ద్వారా వినతి చేశారు.

# బాలికల గురుకుల పాఠశాలలో డయేరియా



**గుత్తి ( జర్నలిస్ట్ ఫైల్ ):** అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రజాపురం గ్రామం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు డయేరియా సోకింది. బుధవారం పాఠశాలలోని 17 మంది విద్యార్థులు డయేరియా లక్షణాలతో వాంతులు, విరోచనాలకు గురయ్యారు. స్పందించిన గురుకుల పాఠశాల సిబ్బంది విషయాన్ని వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. వెంటనే వైద్య సిబ్బంది గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడే విద్యార్థినులకు వైద్య చికిత్సలు అందించారు.

డయేరియా సమాచారం తెలుసుకున్న ఆర్డీవో శ్రీనివాసులు రెడ్డి, తహశీల్దార్ బి. భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్‌లు గురుకుల పాఠశాలను సందర్శించారు. డయేరియా వ్యాపించడానికి గల కారణాలను ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కాగా డయేరియా సోకడంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు ఆందోళనకు గురవుతున్నారు. కొందరు విద్యార్థినులు వాళ్ల ఊర్లలోనే అతిసారకు గురయ్యి పాఠశాలకు వచ్చారని, తల్లిదండ్రులు పిలిపించి విద్యార్థులను వారి స్వగ్రామాలకు పంపించామని పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. ప్రస్తుతం 17 మంది విద్యార్థులకు పాఠశాలలోనే చికిత్స అందిస్తున్నామని, వారికి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో ప్రవేశాలకు ఆహ్వానం

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ):** చల్లపల్లి మండలం పాగోలులో ఉన్న ఎన్టీఆర్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 6,7 తరగతుల్లో చేరే ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. తద్వారా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను డే స్కాలర్సుగా 6,7 తరగతుల్లో ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. కావున అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో వచ్చి పరీక్షకు హాజరు కావాలని కోరారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనలో ఎన్ ఆర్ ఐలు భాగస్వాములు కావాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- **నూతన పరిశ్రమల స్థాపనకు 9.39 కోట్ల రుణాల పంపిణీ.**
- **38నూతన పరిశ్రమలకు అనుమతి పత్రాల మంజూరు**





**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ):** అంతర్జాతీయ చిన్నతరహా పరిశ్రమల దినోత్సవ సందర్భంగా గురువారం విజయవాడలో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మరియు ఏపీ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజర్స్ ( ఏపీ ఎంఎస్ఎంఈ ) డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, వి. రామ్నాథ్, రేరా ఛైర్మన్, రమేష్ గ్రూప్ హాస్పిటల్స్ ఛైర్మన్ డా. ఎమ్. ఎస్. రామ్మోహన్రావు, మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. రమేష్ జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ వేడుకలను రాష్ట్రస్థాయిలో ఘనంగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఫాప్సియా) మరియు ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ప్రసంగిస్తూ... ఎంఎస్ఎంఈ లకు ప్రత్యేకంగా ఒక మంత్రిని కేటాయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈల స్థాపనలో మన రాష్ట్రం 10వ స్థానంలో ఉంది. ఎంఎస్ఎంఈ ల సమాచారం సరిగ్గా అందుబాటులో లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈ పై సర్వే నిర్వహించి వారి సమస్యలను గుర్తించాలని నిర్ణయించాయి. ఈ సర్వేకు ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఇతర ఎంఎస్ఎంఈ ల అసోసియేషన్లు సహకారం, సలహాలు అందించాలని కోరారు. ఎంఎస్ఎంఈ లు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

ప్రభుత్వం నుండి రావలసిన అనుమతులు త్వరితగతిన ఇస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈ లు కొత్త పరిజ్ఞానంతో ఉత్పత్తులను తీసుకువచ్చేలాగా యూనిట్లు స్థాపించాలని, సేవా రంగానికి సంబంధించి కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎంఎస్ఎంఈ అసోసియేషన్లు మన పక్క రాష్ట్రాలలో పర్యటించి అక్కడ ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈలకు కల్పించిన వసతులు, ప్రోత్సాహకాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న పరిశ్రమలు కొత్తగా ప్రారంభిస్తున్న 12 మంది పారిశ్రామికవేత్తలకు వివిధ బ్యాంకులు ఇచ్చిన 9.39 కోట్ల రూపాయల రుణాల చెక్కులను మంత్రి శ్రీనివాస్ వారికి అందచేసారు.

ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు ప్రసంగిస్తూ ఎంఎస్ఎంఈ మంత్రిగా నాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మన రాష్ట్ర యువత వారి విశేష సేవలను వివిధ రంగాలలో అందిస్తున్నారు. యువత మన రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ పరిశ్రమలు స్థాపిస్తే అవసరమైన మౌలిక సదుపాయాలు, సంబంధిత అనుమతులన్నీ త్వరితగతిన ప్రభుత్వం నుండి అందిస్తామని తెలియచేసారు. ప్రపంచ దేశాలలో అక్కడి ప్రభుత్వాలు కూడా ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహిస్తూ, వారిని దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్నారు. చైనాలో ఉన్న ఎంఎస్ఎంఈ యూనిట్లు ప్రపంచవ్యాప్తంగా తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. బ్యాంకర్లు కూడా ముందుకు వచ్చి ఎంఎస్ఎంఈ లు స్థాపించే యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి సులభతరంగా రుణాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఏపీఐఐసీ ద్వారా స్థానిక వనరులు బట్టి వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడెక్ట్ కార్యక్రమాన్ని చేపడుతున్నాము అని చెప్పారు.

యువ పారిశ్రామికవేత్తలు ప్రపంచానికి ఏమి అవసరమో అధ్యయనం చేసి అటువంటి ఉత్పత్తులను తయారుచేసే యూనిట్లను నెలకొల్పాలి. ప్రభుత్వ ఉద్యోగం, విదేశాలకు ఉద్యోగాలకై వెళ్ళాలనే ఆలోచన మార్చుకుని ఇక్కడే చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి కల్పించుకుని, దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతను కోరారు. మన రాష్ట్రంలో 20 ఏళ్ళుగా డ్వాక్రా సంఘాలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఎంఎస్ఎంఈ లు డ్వాక్రా మహిళల సేవలు ఉపయోగించుకుని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రతీనెల జిల్లాస్థాయిలో ఎంఎస్ఎంఈ ల సమస్యల పరిష్కారానికై 'గ్రీవియన్స్ డే' ను నిర్వహిస్తామని, 3 నెలలకొకసారి మంత్రిస్థాయిలో జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను రివ్యూ చేస్తామని తెలియచేసారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్ళిన ఎన్ఆర్ఐ లు అందరూ వారి స్వస్థలాలకు తిరిగి వచ్చి వారి వారి ప్రాంతాలలో చిన్న పరిశ్రమలు స్థాపించడం లేదా అటువంటి పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పీఎంఈజీపీ, ఎంఎస్ఎంఈ పథకాల క్రింద 7.29 కోట్ల రూపాయలతో పరిశ్రమలు ప్రారంభిస్తున్న 38 మందికి అనుమతి పత్రాలను మంత్రి శ్రీనివాస్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందచేసారు.

ఈ కార్యక్రమంలో ఫాప్సియా రాష్ట్ర అధ్యక్షులు వి. మురళీకృష్ణ అధ్యక్షోపన్యాసం చేస్తూ, స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా మన ఆంధ్రప్రదేశ్ను నడిపించడానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్న కృషికి ఎంఎస్ఎంఈ లందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. పూర్ణచంద్రరావు అతిధులకు, సభ్యులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థలు, అసోసియేషన్లు, బ్యాంకర్లకు, ఫాప్సియా సభ్యులకు కార్యదర్శి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఫాప్సియా మీడియా కో ఆర్డినేటర్ ఎన్. వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, జిల్లా ఇన్చార్జ్ పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.జి.ల సహకారంతో జల్ శక్తి అభియాన్ లక్ష్యాల సాధన

## కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబ



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** జల్ శక్తి అభియాన్ పథకం అమల్లో స్వయం సహాయక బృందాల భాగస్వామ్యాన్ని విస్తృత స్థాయిలో పెంచడం ద్వారా నిర్ణీత లక్ష్యాలను సకాలంలో సాధించాలని కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబ అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను ఆదేశించారు. భవిష్యత్తులో దేశం ఎదుర్కోబోయే నీటి సంక్షోభానికి పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో కన్వర్జెన్స్ మోడ్ లో భూగర్భ జలాలను మెరుగుపర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురువారం అన్నిరాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి జల్ శక్తి అభియాన్ పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జల్ శక్తి అభియాన్ పథకాన్ని "నారీ శక్తి సే జల్ శక్తి" థీమ్ తో అమలు పరుస్తున్న నేపథ్యంలో స్వయం సహాయక బృందాల మహిళలకు నీటి వనరుల సంరక్షణ, నిల్వ మరియు వాటి వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

వర్షపు నీటి నిల్వలను పెంపొందించుకోవడం మరియు అందుబాటులో జల వనరులను సమర్ధవంతంగా పరిరక్షించడం ద్వారా జల వనరులను పెంపొందించుకోవాలన్నారు. అందుకు అవసరమైన జల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి వనరులను అన్నింటినీ గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకొని పరిరక్షించాలని, అటవీ ప్రాంతాలను నిర్మూలించే విధాలను అరికట్టాలన్నారు. నిర్ణీత లక్ష్యం మేరకు అమృత్ సరోవర్స్ పనులను కూడా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్టుమెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్జిఎన్ఆర్జిఎస్, పిఎమ్కెఎస్వై వాటర్ షెడ్స్, అటవీ, ఐ.సి.డి.ఎస్., 15 వ ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. అనిల్ కుమార్ సింఘాల్, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కన్నబాబు, వ్యవసాయ, ఉద్యానవన మరియు మత్స్యశాఖ కార్యదర్శి బాబు ఎ తదితరులతో పాటు భూగర్భవనరుల శాఖ అధికారులు ఈ వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

# గుంటూరు కలెక్టర్‌కు పలు సంఘాల శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం



శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, శివరాం.

**ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో :**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, నూతనంగా విధుల్లో చేరిన గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా నేతృత్వంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అలాగే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు అందరికీ నగదు రహిత వైద్యం అందజేసే విధంగా, నెట్వర్క్ హాస్పిటల్స్ లో అందించే విధంగా కృషి చేయాలని కోరారు, సాధారణ ఎన్నికలు 2024 లో పనిచేసిన ఉద్యోగులకు రెన్యూమరేషన్ చెల్లించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీములా షాఖాదరి, జిల్లా కోశాధికారి పోతురాజు, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి పెదరత్తయ్య, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్ర దేవి, సహ అధ్యక్షురాలు హేమలత, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ డా. బీఆర్ అంబేద్కర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సామల సింహాచలం



**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ ఎంఈఓ -1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం విజయనగరం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డా. బీఆర్. అంబేద్కర్ కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి ఆరోగ్య మిత్రల సమస్యలు



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి, ఆరోగ్య మిత్ర సమస్యల గురించి, వారు అనుభవిస్తున్నటువంటి బాధలను గురించి మంత్రికి కూలంకుషంగా వివరించిన ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్. ఆరోగ్య మిత్ర లు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర ఎస్సీ ఎస్టీ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. ప్రత్యూష, పల్నాడు జిల్లా ఆరోగ్య మిత్ర అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సింగంశెట్టి వెంకటేశ్వర్లు కలసి మంత్రి గారికి వినతి పత్రం ఇచ్చి నూతనంగా బాధ్యతలు చే పట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మోడల్ స్కూల్స్ సమస్యలపై టీడీ జనార్ధన్ కు వినతి పత్రం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ )** మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ రాజకీయ కార్యదర్శి టీడీ. జనార్ధన్ కు ఏపి మోడల్ స్కూల్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన మోడల్ స్కూల్స్ ప్రొగ్రసివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి శివ శంకర రెడ్డి. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించ టీడీ. జనార్ధన్ మాట్లాడుతూ... విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

జర్నలిస్ట్ ఫైల్
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా..
సంప్రదించండి - 7661805968
అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు...
సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467